క్లుప్తంగా

ఆసరా పథకంపై అవగాహన



కొత్తోటలో మాట్లాడుతున్న ఏపీఎం సుభాషిణి

మొగల్తూరు: పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మూడో ఆసరా నగదు పంపిణీని శనివారం ప్రారంభించనున్నారని ఏపీఎం సుబాషిణి తెలిపారు. గురువారం మండలంలోని కొత్తోట గ్రామంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా మహిళల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని సుమారు 1566 గ్రూపులకు సంబంధించి రూ 17.12 కోట్లు మేర లబ్ధి చేకూరనుందన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో రుణమాఫీని చెల్లించడం జరిగిందని మూడో విడత పూర్తయితే 75 శాతం రుణాలు చెల్లించడం జరుతుందన్నారు. గ్రూపుల వారీగా ఎంత మేర లబ్ధి చేకూరనుందనే విషయాన్ని ఆమె డ్వాక్రా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సీసీ సుదర్శన్, వేల్ఫేర్ అసిస్టెంట్ సువర్చల తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరు విద్యార్థినికి సీఎంఏలో 44వ ర్యాంకు



మానేపల్లి హారిక

మొగల్తూరు: మొగల్తూరుకు చెందిన మానేపల్లి హారిక సీఎంఏ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో 44 వ ర్యాంకు సాధించింది. గుంటూరులో ఓ ప్రైవేట్ విద్యా సంస్థలో కోచింగ్ తీసుకున్న హారిక గత ఏడాది డిసెంబర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్ష రాసింది. బుధవారం విడుదలైన ఫలితాల్లో కాస్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ విభాగంలో (సిఎంఏ)లో 44 వ ర్యాంకు సాధించినట్టు తెలియడంతో తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శన



ఘంటసాల నాటక ప్రదర్శనలో కళాకారులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాలులో హరివిల్లు ,లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఘంటసాల బయోపిక్ ప్రదర్శన ఘనంగా జరిగింది. బుధవారం రాత్రి లయన్స్ కమ్యూనిటీ హాలులో సురభి సాయి సంతోష్ నాట్య మండలి స్టేషన్‌ఘన్‌పూర్ ఆధ్వర్యంలో 30 మంది కళాకారులతో ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత చరిత్ర నాటకరాజం ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాటక రచయిత భాస్కరుని సత్య జగదీష్, నాటక నిర్వాహకులు సురభి సంతోష్‌లను హరివిల్లు సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరివిల్లు అధ్యక్షులు వంగా నరసింహరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముచ్చర్ల వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కులను కాపాడాలని వినతి

పాలకొల్లు సెంట్రల్: జర్నలిస్టుల హక్కులను కాపాడాలని పట్టణ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఐజేయూ పిలుపు మేరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నస్టుల నిరసన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగంగా పాలకొల్లు ప్రెస్‌క్లబ్ సభ్యులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆచంటలో..

పెనుగొండ: పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రికా రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని కోరుతూ ఐజేయూ దేశ వ్యాప్తపిలుపు మేరకు బుధవారం ఆచంట తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మొగల్తూరు: మొగల్తూరు సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు ఈఈ బి.సురేష్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు, శేరేపాలెం, కొత్తపాలెం, రామన్నపాలెం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

పెనుమంట్ర: స్థానిక పంచాయతీ వద్ద గల ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను గురువారం గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్లాంట్‌లో శుద్ధి చేసిన మంచినీటిని 20 లీటర్ల టిన్ రూ. 5లకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కర్రి వేణుబాబు, ఎంపీటీసీ సభ్యురాలు చింతపల్లి మంగాదేవి, ఉపసర్పంచ్ భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, సాయిరాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో చెరువుల అభివృద్ధి

వేగంగా మొదటి విడత పనులు



మొగల్తూరులో చెరువు తవ్వకం పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

మొగల్తూరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన అమృత్ సరోవర్ కార్యక్రమంలో గ్రామాల్లోని చెరువులను అభివృద్ధిచేసే పనులు చేపట్టారు. మొదటి విడతగా నరసాపురం మండలంలోని మల్లవరంలంక, వేములదీవి పడమర, పసలదీవి, చిట్టవరం, గొంది గ్రామాల్లో 5 చెరువులను రూ.37.57 లక్షలతోను, మొగల్తూరు మండలంలోని మొగల్తూరు, రామన్నపాలెం, ముత్యాలపల్లి, వారతిప్ప, పేరుపాలెం నార్త్ గ్రామాల్లోని 5 చెరువులను రూ12.62 లక్షలతో తవ్వేందుకు అనుమతులు రావడంతో చెరువు తవ్వకం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి కూలీలతో చెరువులోని మట్టి పూడిక తీత, గట్లు పటిష్టం, చెరువు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, మొక్కలు నాటడం, వాకింగ్ ట్రాక్ సిద్ధం చేయడం తదితర పనులు చేపడతారు. అంతే కాక వర్షాకాలం ముందు, తరువాత నీటి నాణ్యతను పరిశీలించి అందుకు అనుగుణంగా తగు చర్యలు తీసుకుంటారు. అమృత్ సరోవర్‌లో పనులు చేపట్టడం ద్వారా పంచాయతీలకు చెరువుల అభివృద్ధి, నిర్వహణా భారం తగ్గుతుంది. అమృత్ సరోవర్‌లో దశల వారీగా చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో రానున్న రోజుల్లో చెరువులు జలకళను సంతరించుకోవడంతో పాటు గ్రామస్తులకు ఆహ్లాదకరంగా తిరిగేందుకు కూడా దోహదపడతాయి.

చెరువులను అభివృద్ధి చేస్తాం



మండలంలోని అన్ని చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ప్రస్తుతానికి మొగల్తూరు, రామన్నపాలెంలో చెరువు తవ్వకం పనులు చేపట్టాం. అమృత్ సరోవర్‌లో చెరువులను తవ్వి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం.

– ఆర్‌సీ ఆనంద్ కుమార్, ఎంపీడీఓ

మండలం	గ్రామం	అంచనా విలువ
నరసాపురం	మల్లవరం లంక	రూ.5.42 లక్షలు
	గొంది	రూ.8.65 లక్షలు
	వేములదీవి పడమర	రూ.2.89 లక్షలు
	పసలదీవి	రూ. 3.20 లక్షలు
	చిట్టవరం	రూ.7.40 లక్షలు
మొగల్తూరు	మొగల్తూరు	రూ 2.78 లక్షలు
	రామన్నపాలెం	రూ. 3.12 లక్షలు
	పేరుపాలెం నార్	రూ. 2.84 లక్షలు
	వారతిప్ప	రూ. 2.39 లక్షలు
	మోడి	రూ. 2.08 లక్షలు

పోషకాహారంపై అవగాహన



చిట్టవరంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: ఆరోగ్యకరమైన సమాజం కోసం చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం మంచిదని సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు నక్కా లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. ఐసీడీఎస్ ప్రాజక్టు ఆధ్వర్యంలో నరసాపురం మండలం చిట్టవరం గ్రామ సచివాలయం వద్ద గురువారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీసీ సూపర్‌వైజర్ పిప్పళ్ల మహాలక్ష్మి పాల్గొని పోషక విలువలు కలిగిన రాగులు, సజ్జలు, అరికలు, సామలు, తదితర వాటిని గురించి వివరించారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, చిన్నారులు, కిశోరబాలికలను గుర్తించి పోషకాహారాన్ని అందించాలని సర్పంచ్ పడవల మేరీ సూచించారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక కోండావారిపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. సమావేశంలో సూపర్‌వైజర్ పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు ఉషారాణి, వార్డు మెంబర్ అరుణ, విరాజిత, పడవల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ



కనకాయలంకలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

యలమంచిలి: ప్రభుత్వ నిధులకు జిల్లా పరిషత్ నిధులు జత చేయడంతో నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులన్నింటికీ మహర్దశ పట్టిందని కనకాయలంక సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పరిషత్ నిధులతో కనకాయలంలో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో చేసే పనులకు ప్రజల పర్యవేక్షణ అవసరం అన్నారు. ప్రజలు పనుల ప్రగతిని పరిశీలిస్తుంటే చేసే పనుల్లో నాణ్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వలవల ప్రసాద్, వలవల నరసింహమూర్తి, నాత్ర శ్రీను, పులి సుబ్రహ్మణ్యం, యన్నాబత్తుల సుధీర్, జి రామ కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖులకు ఉగాది పురస్కారాలు



ఉగాది పురస్కారం అందుకుంటున్న ర్యాలి వెంకట సోమేశ్వర సత్య సూర్య రెడ్డి పంతులు

పాలకొల్లు సెంట్రల్: ఉగాది పర్వదినం పురస్కరించుకుని స్థానిక పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు ఉగాది పురస్కారాలకు ఎంపికయ్యారు. బుధవారం రాత్రి తాడేపల్లిగూడెం మాగంటి ఫంక్షన్ హాలులో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలను క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు సన్నిదిరాజు రామకృష్ణమూర్తి, ర్యాలి వెంకట సోమేశ్వర సత్య సూర్య రెడ్డి పంతులు అందుకున్నారు. పురస్కారాలు అందుకున్న పండితులకు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యాళ్ల సూర్యనారాయణ అభినందనలు తెలియజేశారు.

చినిమిల్లికి రాయల్ జీవిత సాఫల్య పురస్కారం

నరసాపురం: వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణకు రాయల్స్ క్లబ్స్ అసోసియేషన్ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. ఉగాది సందర్భంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు అందజేసి సత్కరించారు. గత 50 ఏళ్లుగా అటు వైద్య రంగంలోనూ, ఇటు విద్యారంగంలోనూ చేసిన సేవలకు గాను చినిమిల్లికి ఈ అవార్డు అందజేశారు. ఈ అవార్డు దక్కడంపై చినిమిల్లి కృతజ్ఞతలు చెప్పారు.

గోదావరి రోడ్డు పై చెత్త వేస్తే చర్యలు

నరసాపురం: పట్టణంలో లాకులు నుంచి గోదావరి వరకూ రోడ్డు వెంబడి చెత్తను డంప్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, భారీగా ఫైన్‌లు విధిస్తామని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం ఆయన రోడ్డు వెంబడి ఉన్న చెత్తను సిబ్బందితో దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలువురు గోదావరి బండ్ వెంబడి చెత్తను డంప్ చేస్తున్నారని చెప్పారు. రోడ్డు వెంబడి ప్రయాణించే ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని అన్నారు.ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఘనంగా వసంత నవరాత్రులు

పెనుగొండ: స్థానిక కంచికామాక్షీ దేవి ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు వేడుకగా నిర్వహించారు. గురువారం కామాక్షీ మాతకు ఆలయ అర్చకుడు కొండవీటి వెంకట సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో పాలాభిషేకం, చామంతి పుష్ప పూజ, కుంకుమార్చనలు నిర్వహించారు.

అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మొగల్తూరు: మొగల్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు ఉద్యోగాలకు దరఖాస్తులను కోరుతున్నామని సీడీపీఓ బి.ఊర్మిల కోరారు. మొగల్తూరు మండలలోని కాళీపట్నం తూర్పు సీఎస్‌ఐ కేంద్రంలో, అంగన్‌వాడీ కార్యకర్త– ఓపెన్ కేటగిరి, నరసాపురం మండలంలోని కొప్పర్రు పంచాయతీ పీతల గరువు ఎస్టీ రిజర్వేషన్, చిట్టవరం పంచాయతీ చిట్టవరం మెయిన్– ఓపెన్ కేటగిరి, మొగల్తూరు మండలంలోని రామన్నపాలెం పంచాయతీ పిప్పళ్లవారి తోటలో అంగన్‌వాడీ సహాయకురాలు ఓపెన్–కేటగిరి, నరసాపురం మండలంల పెదలంక పంచాయతీ రాజుల్లంక ఓపెన్, పీహెచ్ కేటగిరి, లక్ష్మణేశ్వరం పంచాయతీ ముస్కేవారి పాలెం ఓపెన్ కేటగిరి, సరిపల్లి పంచాయతీ సరిపల్లి ఓపెన్ కేటగిరి, నరసాపురం మున్సిపాలిటీ 30వ వార్డు స్టేషన్ పేట ఓపెన్ కేటగిరిలో కేటాయించాని తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 29వ సాయంతం లోపుగా మొగల్తూరులోని తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆమె కోరారు.

పోడూరులో..

పోడూరు: పాలకొల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ సీహెచ్ ఇందిర గురువారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొల్లు రూరల్ నాగరాజుపేట (ఓపెన్ కేటగిరి), యలమంచిలి మండలం దొడ్డిపట్ల శివారు శెట్టిబలిజపాలెం(బీసీ–బి) అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్త పోస్టులు, పాలకొల్లు రూరల్ యాళ్లవానిగరువు (బీసీ–సి), నాగరాజుపేట (బీసీ–ఎ), శివదేవుని చిక్కాల శివాలయం వీధి (ఓపెన్ కేటగిరి), పాలకొల్లు అర్బన్ దేవునితోట (ఓపెన్ కేటగిరి), పాలకొల్లు అర్బన్ సిద్ధులగూడెం (ఎస్సీ), గంగడుపాలెం (ఓపెన్ కేటగిరి), యలమంచిలి లంక–2 (ఓపెన్ కేటగిరి) అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకురాలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులు 29వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

కమ్యూనిటీ హాళ్లకు మరమ్మతులు చేయాలి



బద్దావానిపేటలో మాలమహనాడు యువజన కమిటీలను నియమిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్

పాలకొల్లు అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా దళితవాడల్లో శిథిలావస్థకు చేరుకున్న కమ్యూనిటీ భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని, వీటి మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మాల మహనాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ కోరారు. పాలకొల్లు పట్టణంలోని బద్దావాని పేటలో గురువారం నిర్వహించిన మాలమహనాడు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని యువజన కమిటీలను ఆయన నియమించారు. మాలమహనాడు పట్టణ యువజన అధ్యక్షుడు బత్తుల భూపతి, యువజన కార్యదర్శిగా పెనుమాల సుభాష్‌చంద్రబోస్, సహాయ కార్యదర్శిగా సబితి పద్మారావు, పట్టణ కార్యదర్శిగా పిల్లి శేఖర్, పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పొడపాటి ప్రశాంత్‌బాబు, నియోజకవర్గ యువజన అదనపు కార్యదర్శిగా పెనుమాల రాజ్‌కుమార్ (కిట్టు) నియమించారు. ఈ కార్యక్రమంలో మాలమహనాడు రాష్ట్ర కార్యదర్శి కర్ణి జోగయ్య, జిల్లా అధ్యక్షుడు గుండె నగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సరెళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు నల్లి జయరాజు, విప్పర్తి ప్రభాకర్, నల్లి సంజీవరావు, తండా ఇస్సాక్‌రాజు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం



పెనుమర్రులో అభివృద్ధి పనులకు ప్రారంభిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

యలమంచిలి: రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ రావూరి వెంకటరమణ అన్నారు. పెనుమర్రు గ్రామంలోని జగనన్న కాలనీలో నూతనంగా వేసిన కుళాయి, విద్యుత్ పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీ పేరిట పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, విద్యుత్, కుళాయి కనెక్షన్స్ ఇవ్వడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, సర్పంచ్ కవురు గోపి, ఎంపీటీసీ సభ్యులు కవురు నాగలక్ష్మి, డేగల సూర్యప్రభ, మేడపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

వెంకటరెడ్డికి ఘన నివాళి



పాలకొల్లులో వెంకటరెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న శెట్టిబలిజ సంఘ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: వెంకటరెడ్డి సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని శెట్టిబలిజ సంఘ జిల్లా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక ముస్లిం షాది ఖానా భవనంలో శెట్టిబలిజ సంఘం సృష్టికర్త, విద్యాదాత, సంఘ సంస్కర్త కేసరి దొమ్మేటి వెంకటరెడ్డి 170వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉచిత దంత వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరం వంటి సేవాకార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుబ్బల శ్రీనివాస్, గూడూరి హనుమంతరావు, కౌరు మధుబాబు, జుత్తిగ ప్రసాద్, మొల్లేటి సురేష్, పెచ్చెట్టి ఏడుకొండలు, పాల రాంబాబు, జోగి పండు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: శెట్టిబలిజలకు దొమ్మేటి వెంకటరెడ్డి చిరస్మరణీయుడని నరసాపురం జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం నరసాపురం నియోజకవర్గంస్థాయిలో దొమ్మేటి వెంకటరెడ్డి 170వ జయంతి ఉత్సవాలను శెట్టిబలిజ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నరసాపురం పట్టణంలోని గుబ్బల వారి వీధిలో రామాలయం వద్ద జరిగిన ఈ జయంతి ఉత్సవాల్లో జోగి పండు, పాలా రాంబాబు, కట్టా వేణు గోపాల కృష్ణ, గుబ్బల ప్రసాద్, గుబ్బల రాజేష్, గుత్తుల వాసు, కడలి ఆదినారాయణ పాల్గొన్నారు.

ముగిసిన అమ్మవార్ల జాతర

నరసాపురం రూరల్: మండలంలోని చిట్టవరంలో ఉన్న శ్రీమారెమ్మ, పొల్లమ్మ జాతర మహోత్సవాలు, ఎల్బీచర్ల గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ అమ్మవార్ల ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహిస్తున్నారు. జాతరను పురస్కరించుకుని ఆలయాల వద్ద వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ జాతరల ముగింపు సందర్భంగా చివరి రోజైన సోమవారం భారీ అన్నసమారాధనను నిర్వహించనున్నారు. గురువారం వందలాది మంది భక్తులు పాల్గొని దేవతామూర్తులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వృద్ధులకు ఆర్థిక సహాయం

పాలకొల్లు అర్బన్: అనారోగ్యంతో బాధపడుతున్న ఇరువురు వృద్ధులకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ఆర్థిక సహాయం అందిచడం అభినందనీయమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగా నరసింహారావు అన్నారు. చింతపర్రు గ్రామానికి చెందిన జి.బుద్దేశ్వరరావు, పాలకొల్లు లక్ష్మీనగర్‌కు చెందిన ర్యాలి సుగుణలకు ఫౌండేషన్ తరపున ఆయన ఒక్కొక్కరికీ రూ.10 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ పాలకొల్లు శాఖ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు, పెన్మెత్స జగపతిరాజు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ పునఃప్రతిష్ఠ

పెనుగొండ: పెనుగొండ కళాశాల కూడలి వద్ద విఘ్నేశ్వర స్వామి ఆలయం పునఃప్రతిష్ఠ మహోత్సవం గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ ఈశ్వర వినాయక షేడీ యువసేన ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం కుడిపూడి తరుణ్‌కుమార్, గంగాభవానీ దంపతలు భక్తి శ్రద్ధలతో విఘ్నేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ సేవాదళ్ కన్వీనరు బాలం సత్తిరాజు, తమనంపూడి సత్యనారాయణ రెడ్డి, తేతలి సత్యనారాయణ రెడ్డి, బండారు వర ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల స్మారక దినోత్సవం



ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో అమరవీరుల స్మారక దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



పెనుగొండలో భగత్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అమరవీరుల స్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కొత్తగా జాయిన్ అయిన పీజీ విద్యార్థులకు స్వాగతం పలికారు.

ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో..

పాలకొల్లు సెంట్రల్: భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అతి చిన్న వయస్సులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అత్యంత కిరాతకంగా ఉరితీసి హతమార్చారని ఏపీ ప్రజాచైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఇంటి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఓపెన్ ఎయిర్ థియేటర్ ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరా రామకృష్ణ, బెల్లెంకొండ శ్రీనివాసరావు, హరి రామకృష్ణ, గంజి మోరార్జీ రాజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలోర గురువారం పాలకొల్లు రైజింగ్ క్లబ్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కావలి మౌని, హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్, క్లబ్ సభ్యులు వసంత లక్ష్మి, రేపాక మీనామణిదీప్తి తదితరుల పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: బ్రిటిష్ సైన్యాన్ని తరిమి కొట్టడానికి దేశభక్తులు, అమరవీరుడు భగత్ సింగ్ ప్రాణ త్యాగం చేశారని సీపీఎం మండల కమిటీ సభ్యుడు షేక్ పాదుషా అన్నారు. గురువారం పెనుగొండలో భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, గుర్రాల సత్యనారాయణ, మాదాసు నాగేశ్వరరావు, నీలాపు ఆదినారాయణ, నాగిశెట్టి గంగారావు, శీలం ఏసు పాల్గొన్నారు.

ఆచంటలో

ఆచంటలో డీఐఎఫ్ఐ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక సంత మార్కెట్ నుంచి రామేశ్వర స్వామి సత్రం మీదుగా ఆచంట కచేరీ సెంటర్ వరకూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు రాయపల్లి మధుకిరణ్ తమరాపు దుర్గా ప్రసాద్, కుసుమేజయరాజు, ఇందుకూరి సూర్యనారాయణ రాజు, తోటపల్లి సత్యనారాయణ, కేతా భవానీ శంకర్, సిర్రా నరసింహమూర్తి, పి.మోహన్‌రావు, వద్దిపర్తి అంజిబాబులు పాల్గొన్నారు.